ప్రజాశక్తి

సోమవారం 8 సెప్టెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

డిపిఒను పంపించేశారా.?

- ఆయనపై ప్రజాప్రతినిధుల మొదలు కలెక్టర్ వరకూ అసంతృప్తి
- మొదటి నుంచీ ఇదే ధోరణితో విసుగెత్తి బదిలీపై వెళ్లిన వైనం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు బదిలీపై వెళ్లలేదు. ఇక్కడ అగౌరవంతో పనిచేయలేమనే నిర్ణయానికి వచ్చి బదిలీ చేయించుకొని వెళ్లిపోయారు. కారణాలేమైనా ఆయన ఇక్కడ ఇమడలేక పోయారు. రాజకీయ వలయంలో చిక్కుకొని ఇబ్బంది పడ్డారు. కీలక ప్రజాప్రతినిధుల మొదలు కలెక్టర్ చివరికి జేసీ కూడా ఆయన్ను పదేపదే శాఖాపరంగా బాగా ఇబ్బంది పెట్టారనే చర్చ సాగుతోంది. ఆయన చివరికి సెలవు పెట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందంటే.. కలెక్టర్ ఛాంబర్‌లో అందరూ ఉండగానే డిపిఒను ఏదో విషయంపై అసంతృప్తి వ్యక్తం చేయడం తో పాటు గెటవుట్ అన్నట్లు చెబుతున్నారు. దీన్ని ఆయన అవమానంగా భావించి.. ఆరోగ్యం బాగాలేదనే కారణంతో సెలవు పెట్టారు. తర్వాత బదిలీ చేయించుకొని అన్నమయ్య జిల్లాకు వెళ్లారు. జిల్లా పంచాయతీ అధికారిగా ఆయన రాకే రాజకీయంగా సమన్వయం లేకుండానే జరిగింది. తొలుత ఆయనకు జిల్లాకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి లేఖ ఇవ్వలేదు. ఎమ్మెల్యే జనార్ధన్ ఒత్తిడితో లేఖ ఇచ్చారని సమాచారం. దీంతో ఆయన రాజకీయంగానూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక రానురానూ ఆయనపై ఆ ప్రభావం పడుతూనే వస్తోంది. ప్రతి ఫైలు విషయంలో కలెక్టర్ డిపిఒపై సీరియస్ అవుతున్నారనే చర్చ నడిచింది. పలు విషయాల్లో చీటికీమాటికీ చిర్రుబుర్రులాడుతున్నారనే చర్చ ఉంది. దీనిపై డిపిఒ వెంకటనాయుడు కూడా ఇక్కడ పనిచేయడం కష్టమనే ఆలోచనకు వచ్చారు. ఇటీవల జరిగిన సచివాలయ సిబ్బంది బదిలీల్లోనూ ఆయన ఉన్నతాధికారుల నుంచీ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొండపి పంచాయతీ ఎన్నికల సందర్భంగానూ ఆయన పాలకపక్షం నుంచి ఒత్తిళ్లకు గురైనట్లు తెలిసింది. ఇంతమందితో అవమానాలు పడలేమనే నిర్ణయానికి వచ్చే ఆయన వెళ్లిపోయారని ఉద్యోగులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులో బీసీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వరరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

జిల్లాకు వచ్చిన యూరియా ఎక్కడ.?

వ్యవసాయ అధికారుల దగ్గర లేని లెక్కలు 3లో

చెరువుకు 'గండి'..

- దిగువ గ్రామాలకు, పంటలకు పొంచి ఉన్న ముప్పు!
- యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే చెరువుకట్ట ఉనికికే ప్రమాదం



కట్ట నుంచి లీకవుతున్న నీరు

ప్రజాశక్తి-మార్కాపురం, పెద్దదోర్నాల

నీరు ప్రాణాధారం.. సమృద్ధిగా ఉన్న ప్రాంతానికైనా... లేని ప్రాంతానికైనా మానవ మనుగడకు అది అత్యంత అవసరమైనది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అయితే నీటి వృథా రోజులు, వారాలు, నెలల తరబడి నిరంతరంగా కొనసాగుతోంది. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సాగునీటి వినియోగ దారుల సంఘాలూ చివరకు జలవనరుల శాఖ అధికారులకూ ఈ విషయం తెలియనిది కాదు! కారణం ఏదైనా సదాశయంతో నిర్మితమైన ఓ నీటి రిజర్వాయర్‌లో నీరు మాత్రం అడుగంటుతోంది. అంతులేని, అలవిమాలిన నిర్లక్ష్యం మాత్రం పెరిగిపోతుంది. అదే ఇప్పుడు అన్నదాతల ఆవేదన కూడా.!

పెద్దదోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామం వద్ద 'ఊరకొండ-యర్రకొండ'ల మధ్య సహజ సిద్ధంగా ఏర్పడిన గండి చెరువు రిజర్వాయర్ ఇందుకు సాక్షిభూతంగా నిలుస్తోంది. పశ్చిమ ప్రకాశం పరిధిలోని మార్కాపురం జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం పరిధిలో 136 చెరువులు ఉన్నాయి. ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద మధ్యతరహా జలాశయమైన కంభం చెరువు తర్వాత అంతటి ప్రాధాన్యత గల ఏకైక రిజర్వాయర్ పెద్ద బొమ్మలాపురం గండి చెరువు రిజర్వాయరు. గత నెల 26, 27వ తేదీలలో నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ఈ రిజర్వాయర్ నిండి అలుగు పారింది. ఈ రిజర్వాయర్ పరిధిలోని పెద్ద బొమ్మలాపురం, తమ్మడపల్లి, గుర్రపుసాల, జమ్మిదోర్నాల, చిన్నగుడిపాడు ▶ 2లో




లీకులతో చెరువును తలపిస్తున్న నీరు

బాపట్ల వైద్య కళాశాల పనులు

పునాదుల దశలోనే.!

- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు కొనసాగించేందుకు రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం
- రెండో దశలో చేపట్టేందుకు నిర్ణయం
- ప్రభుత్వ నిధులతో వైద్య కళాశాల నిర్మించాలని ప్రజల విన్నపం



పునాదుల దశలోనే ఉన్న బాపట్ల మెడికల్ కళాశాల

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసంపూర్తిగా ఉన్న వైద్య కళాశాలల భవన నిర్మాణాలు, అభివృద్ధి పనులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో పూర్తి చేయాలని రాష్ట మంత్రివర్గం నిర్ణయించింది. అది కూడా మొదటిదశలో కాకుండా రెండో దశలో ఈ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కారణంగా కనుచూపు మేరలో బాపట్ల వైద్య కళాశాల పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు లేకపోయాయి. జిల్లా కేంద్రం నిర్మించే వైద్యశాలను పీపీపీ పద్ధతిలో కాకుండా ప్రభుత్వ నిధులతో నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య కళాశాలను ప్రైవేట్‌పరమైతే పేదలకు ఉచిత వైద్యసేవలు అందే పరిస్థితి ఉండదని వారు ఆందోళన చెందుతున్నారు.

బాపట్ల జిల్లా ఏర్పడి మూడేళ్లకు పైగా కాలం గడిచింది. జిల్లా కేంద్రంగా ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. స్థానికంగా మెరుగైన వైద్యం లభించక ప్రజలు గుంటూరు, విజయవాడ వెళ్లాల్సి వస్తుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో వైద్యకళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో 2020 మార్చిలో జిల్లా కేంద్రమైన బాపట్లలో 500 పడకల ఆసుపత్రి, వైద్యకళాశాల భవనాల నిర్మాణాలకు రూ.550 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ మేరకు పట్టణం నుంచి జమ్ములపాలెం వెళ్ళే రోడ్డులో 55 ఎకరాలను కేటాయించారు. 2021 మేలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. వైద్యకళాశాల ఏర్పాటులో భాగంగా 500 పడకలతో బోధనాసుపత్రి, విద్యార్థులకు వసతిగృహ భవనాలు, నర్సింగ్ కళాశాల భవనాలు, తరగతి గదులు, మెస్, క్యాంటీన్‌ల నిర్మాణాలు జరపాల్సి ఉంది. అప్పట్లో చెప్పిన ప్రకారం 2023 డిసెంబరు నాటికి వైద్య కళాశాల, బోధనాసుపత్రి భవన నిర్మాణాలు పూర్తి చేసి ▶ 3లో



నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు

ట్రంప్ విధానాలను తిప్పికొట్టాలి..

- సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాపట్లలో నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

ప్రపంచ దేశాలపై ట్రంప్ పెత్తనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. ట్రంప్ విధానాలను అందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'ట్రంప్ ఆర్థిక సుంకాలను వ్యతిరేకించండి.. భారతీయ పరిశ్రమలను కాపాడాలి' అనే నినాదంతో పట్టణంలో పాత బస్టాండ్ వద్ద వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ అమెరికా నుండి చమురు దిగుమతి చేసుకుంటున్నామని 50 శాతం సుంకాన్ని పెంచారని, దీంతో ఆక్వా, వస్త్ర ఫార్మా రంగాలు తీవ్ర నష్టాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా మోడీ మారు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితిని పరోక్షంగా మోడీ దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో పరిశ్రమలు కాపాడుకోవడానికి ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాంతీయంగా చూస్తే ట్రంప్ విధానాలతో ఆక్వా పరిశ్రమ కుదేలవుతోందన్నారు. వస్త్ర, పరిశ్రమ నష్టాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అవసరమైన భారతీయ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి అవకాశాలను కల్పించి ▶ 3లో

చెరువుకు 'గండి'.!

(మొదటిపేజీ తరువాయి)

రైతాంగంలో ఆశలు చిగురించాయి. సుమారు నాలుగేళ్ల పాటు వ్యవసాయ సాగుకు ఢోకా ఉండబోదని రైతన్నలు ఎంతో సంబరపడ్డారు. ఆ సంబరం ఎంతో సమయం నిలిచేలా కనిపించడంలేదు. చెరువును కలియజూసిన తర్వాత మూడు బొరియలు–ఆరు లీకులు అన్న చందాన పెద్దఎత్తున నీరు వృథాగా పోతున్న తీరు ఆవేదన, భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఊరకొండకు ఆనుకుని ఉన్న బచ్చులకురవ బోడు (చెరువు కట్ట దక్షిణ భాగం) వద్ద ఉన్న సిమెంటు కాంక్రీటు లైనింగ్ శిథిలావస్థకు చేరి అడుగుల దూరంలో రంధ్రాలు ఏర్పడ్డాయి. వాటిగుండా చెరువులోని నీరంతా కట్ట అడుగు భాగం నుంచి వాగుగా ప్రవహిస్తోంది. ఇది పదుల సంఖ్యలో మోటార్ల ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని తలపి స్తోంది. గతంలో స్వల్పంగా ఉండి నిర్లక్ష్యానికి గురైంది. చెరువు నిండి అలుగు పారుతున్నం దున నీటి ఉధృతి అధికమవడంతో ఈ లీకేజీలతో భారీ పరిమాణంలో నీరు బయటకు పోతోంది. చెరువు కట్ట దక్షిణ భాగంలో అడుగు న సుమారు ఒక పర్లాంగు పొడవున లీకేజీలతో జవుకెత్తింది. ఈ లీకేజీలను, జవుకును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే చెరువు కట్ట ఉనికికే ప్రమాదం వాటిల్లనుంది. చెరువు లోపల వైపు ఉన్న రివిటింగ్, కాంక్రీటు లైనింగ్ పొడవున అడుగుల మేర బొరియలు స్పష్టంగా దర్శనమిస్తున్నాయి. పెద్దపెద్ద నెర్రెల సందుల నుంచి నీరు చొచ్చుకుని వస్తోంది. ఇదే తీరు కొనసాగినట్లయితే ఇక్కడి కట్ట భాగంలో ఏ క్షణంలోనైనా గండి పడే ప్రమాదం పొంచి వుంది. ఇదే పరిస్థితి తూము వద్ద కూడా ఏర్పడింది. షట్టరు వేసినా నీరు కాలువ కట్టి ప్రవహిస్తోంది. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ యంత్రాంగం తక్షణమే స్పందించి గండి చెరువు రిజర్వాయరును సందర్శించి పరిస్థితిని అధ్యయ నం చేసి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని రైతాంగం అంతా పెద్ద ఎత్తున మొర పెట్టుకుంటోంది. పెద్ద బొమ్మలాపురం గండి చెరువు రిజర్వాయర్ ఆనకట్టకు తలవని తలంపుగా గండిపడితే సుమారు మూడు కిలో మీటర్ల దూరాన నిండు తూర్పు భాగాన ఉన్న పెద్దారవీడు మండలంలోని సానికవరం గ్రామానికి నీటి ప్రమాదం పొంచివుంది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారీ నీటిపారుదల శాఖ మంత్రి శీలం సిద్ధారెడ్డి, మధ్యతరహా నీటి శాఖ మంత్రి యడ్లపాటి వెంకట్రావు, చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి కందుల ఓబులరెడ్డి పెద్ద బొమ్మలాపురం గండి చెరువు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 2500 ఎకరాల విస్తీర్ణంలో గండి చెరువు రిజర్వాయర్ నిర్మాణ వ్యయం రూ. 60 లక్షలు. ఇందులో సుమారు వంద అడుగుల ఎత్తు, 640 మీటర్ల పొడవు చెరువు కట్ట రెండు కొండల మధ్య నిర్మించబడింది. ఒక వంద అడుగుల అలుగు కాంక్రీటు పనులు ఇందులో రూ. 20 లక్షల వ్యయంతో తమ్మడపల్లి–గుర్రపుసాల, జమ్మిదోర్నాల, చిన్నగుడిపాడు, బొమ్మలాపురం వెన్నా పాపిరెడ్డి చెరువుకు సంబంధించిన మూడు సప్లయ్ ఛానళ్లతో ఆయా గ్రామాల పరిధిలోని 4500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతోంది.

నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం వెళ్లే మార్గంలోని చిన్నారుట్ల నుండి ప్రవహించే వర్షపు నీరు, ఆంజనేయస్వామి దేవాలయం ప్రక్కగా చింతల, మర్రిపాలెం గిరిజన గూడేల మధ్య ఉన్న పుల్లమ్మ బావి వద్ద కలిసే రాళ్లవాగు గుండా పెద్ద ఎత్తున వర్షపు నీరు ఈ రిజర్వాయర్‌కు చేరుతుంది. దీనికి సమాంతరంగా ఆత్మకూరు మార్గంలో ఉన్న రోళ్లపెంట, పెద్దచామ దట్టమైన అడవుల మీదుగా వచ్చే మరొక వాగు కూడా ఇందులో కలుస్తుంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 243/2024

బ్యాంక్ ఆఫ్ బరోడా అద్దంకి బ్రాంచ్ ....వాది

మరియు

పోసం పిచ్చిరెడ్డి మరియు కొందరు ... ప్రతివాదులు

To

పోసం అనూష D/o పట్టాభి రామిరెడ్డి
R/o D. No : 2-152. నాయుడుపాలెం గ్రామం,
H/o పెద్ద రావిపాడు, ముండ్లమూరు మండలం,
ప్రకాశం జిల్లా

పై నంబరు దావా తాలుకా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారని శ్రీయుత కోర్టువారిఉత్తర్వుల మేరకు మీరు తేది 09-09-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మా నించబడును.

వాయిదా తేది :09-09-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం:49/2025

ఇన్

ఓ.యస్.నెం:294/2024

కటారు రాజారావు ..డి.హెచ్.ఆర్

వర్సస్

కుమ్మరి రంగనాయకులు ..జె.డి.ఆర్

టు,

జె.డి.ఆర్ చిరునామా

కుమ్మరి రంగనాయకులు తండ్రి రంగయ్య,
వయస్సు సుమారు 51సం.లు,
పోలీస్ కానిస్టేబుల్ ఐడి నెం 2613,
జె.పుల్లలచెరువు గ్రామం,
రాచెర్ల మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుతం పనిచేస్తున్నది: పోలీస్ స్టేషన్,
కొనకనమిట్ల గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలోని డిక్రీహోల్డర్ నీ తాలూకు శాలరీ అటాచ్‌మెంట్ చేయగోరుచూ అమలు అర్జీని దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పైకోర్టులో హాజరై నీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 19-09-2025వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గాని లేదా నీవకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై నీఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

వాయిదా తేదీ : 19-09-2025

ఇట్లు
శ్రీ డి.సిద్దయ్య,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం. 8897214930

నోటీసు

మహారాజశ్రీ

మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. 77/2025

కొత్తకోట వెంకటేశ్వర్లు .... పిటీషనరు

వర్సెస్

కొత్తకోట (బట్టపోతుల) రాధిక ..... రెస్పాండెంటు

టు,

కొత్తకోట (బట్టపోతుల) రాధిక
భర్త: కొత్తకోట వెంకటేశ్వర్లు
తండ్రి: బట్టపోతుల గోపాల్‌రాజు
వయసు: 31 సం॥లు, హిందూ, గృహిణి,
నివాసం: కేరాఫ్/ డోర్ నెం: 8-17-123/బి,
సారంగపాణి వీధి, గిద్దలూరు టౌన్ మరియు
మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ నెం: 6281642276.

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లోని పిటీషనరుకు నీవు భార్యగా ఉన్నందున, నీ నుండి విడాకులు మంజూరు చేయమని కోరుతూ పిటీషనరు నీ పైన పై కోర్టులో, పైనెంబరు హెచ్.ఎం.ఓ.పి.ని దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణం చేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 26-09-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై, నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీపరోక్షమందు హెచ్.ఎం.ఓ.పి. పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వాయిదా: 26-09-2025

మార్కాపురం **వి.శ్రీనివాసరావు**
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440510490.
పి.ఎన్.శేషశయనారెడ్డి,
ఎం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు,

మహారాజశ్రీ

మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్. 35/2024

మల్లెల అల్లూరిరెడ్డి ...... అప్పిలెంట్/వాది

వర్సెస్

1. కొమ్మలపాటి రామలక్ష్మమ్మ
(చనిపోయినందున వారసులు)
2. కొమ్మలపాటి శ్రీనివాసరావు వగైరాలు..
రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,

ఆర్-7): కొమ్మలపాటి సంతోష్‌కుమార్
అలియాస్ నాని
తండ్రి: లేట్ వెంకటేశ్వర్లు
30 సం॥లు, హిందూ, విద్యార్థి,
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక
నివాసం: త్రిపురాంతకం గ్రామం,
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా
523326.

ఆర్-8): కొమ్మలపాటి పావని,
తండ్రి: లేట్ వెంకటేశ్వర్లు
26 సం॥లు, హిందూ, విద్యార్థిని,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక,
నివాసం: త్రిపురాంతకం గ్రామం,
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా-523326

పై నెంబరు గల అప్పీలు దావాను పై కోర్టు నందు అప్పిలెంట్/వాది, రెస్పాండెంట్ పైన దాఖలు చేసిన, దరిమిలా 7మరియు 8వ రెస్పాండెంట్స్ అయిన మీకు, అనేక పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కావాలని బుద్ధి పూర్వకంగా ఉపేక్షించినందున కోర్టు వారు పేపరు ద్వారా నోటీసును జారీ చేసినందున మీకు తెలియజేయడమైనది. కావున పై కోర్టు వారి ఎదుట 18-09-2025న ఉదయం 10:30 గంటలకు, మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

శ్రీ కె.శ్రీనివాస్,
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్: 6303654394.

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 675/2025

O.S.No : 187/2022

బిట్వీన్ :-

మల్లెల అలియాస్ యర్రంశెట్టి లక్ష్మీ పద్మావతి,
వగైరా .... పిటీషనర్స్/వాదులు

V/s

మల్లెల బ్రహ్మం, వగైరా
...రెస్పాండెంట్స్/ప్రతి వాదులు

To,

R3) : కారెంశెట్టి. కుసుమ
W/o గౌరీ శంకర్,
Door No.1-49, చినపాలెం,
తోటవారిపాలెం, చీరాల మండలం.

పై నెంబరు పిటిషనులో 3వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది.16-9-2025వ తేదికి వాయిదా అయిఉన్నది. సదరు విషయం మీకు ఏవిధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషము లకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల - 523157

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO:673/2025

O.S.No :187/2022

బిట్వీన్ :-

మల్లెల అలియాస్ యర్రంశెట్టి లక్ష్మీ పద్మావతి,
వగైరా ....పిటీషనర్స్/వాదులు

V/s

మల్లెల బ్రహ్మం, వగైరా
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R3) : కారెంశెట్టి. కుసుమ
W/o గౌరీ శంకర్,
Door No.1-49, చినపాలెం,
తోటవారిపాలెం, చీరాల మండలం.

R21) : మల్లెల.సతీష్ కుమార్
S/o లేటు యల్ల మందయ్య,
Door No : 12-113, పోతురాజు శిల దగ్గర,
ఈపురుపాలెం, చీరాల మండలం.

R23) : కోలా దేవికారాణి
W/o వెంకటేశ్వర్లు
D/o లేటు యల్లమంద
పర్చూరు, పర్చూరు మండలం.

పై నెంబరు పిటిషనులో 3, 21,మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది. 16-9-2025వ తేదికి వాయిదా అయిఉన్నది. సదరు విషయం మీకు ఏవిధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషములకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గానిహాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A.NO: 674/2025

O.S.No :187/2022

బిట్వీన్ :-

మల్లెల అలియాస్ యర్రంశెట్టి లక్ష్మీ పద్మావతి,
వగైరా ....పిటీషనర్స్/వాదులు

V/s

మల్లెల బ్రహ్మం, వగైరా
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R3 : కారెంశెట్టి. కుసుమ
W/o గౌరీ శంకర్,
Door No.1-49, చినపాలెం,
తోటవారిపాలెం, చీరాల మండలం.

R21) : మల్లెల.సతీష్ కుమార్
S/o లేటు యల్ల మందయ్య,
Door No : 12-113, పోతురాజు శిలదగ్గర,
ఈపురుపాలెం, చీరాల మండలం.

R23) : కోలా దేవికారాణి
W/o వెంకటేశ్వర్లు
D/o లేటు యల్లమంద
పర్చూరు, పర్చూరు మండలం.

పై నెంబరు పిటిషనులో 3, 21,మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది. 16-9-2025వ తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు విషయం మీకు ఏవిధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం10-30 నిమిషములకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 620/2025

O.S.No: 187/2022

బిట్వీన్ :-

మల్లెల అలియాస్ యర్రంశెట్టి లక్ష్మీ పద్మావతి,
వగైరా ....పిటీషనర్స్/వాదులు

V/s

మల్లెల బ్రహ్మం, వగైరా
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R3) : కారెంశెట్టి. కుసుమ
W/o గౌరీ శంకర్,
Door No.1-49, చినపాలెం,
తోటవారిపాలెం, చీరాల మండలం.

R21) : మల్లెల.సతీష్ కుమార్
S/o లేటు యల్ల మందయ్య,
Door No : 12-113, పోతురాజు శిలదగ్గర,
ఈపురుపాలెం, చీరాల మండలం.

R23) : కోలా దేవికారాణి
W/o వెంకటేశ్వర్లు
D/o లేటు యల్లమంద
పర్చూరు, పర్చూరు మండలం.

పై నెంబరు పిటిషనులో 3, 21,మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది. 16-9-2025 వ తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు విషయం మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషములకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 1742/2023

O.S.No :187/2022

బిట్వీన్ :-

మల్లెల అలియాస్ యర్రంశెట్టి లక్ష్మీ పద్మావతి,
వగైరా ....పిటీషనర్స్/వాదులు

V/s

మల్లెల బ్రహ్మం, వగైరా
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R3) : కారెంశెట్టి. కుసుమ
W/o గౌరీ శంకర్,
Door No.1-49, చినపాలెం,
తోటవారిపాలెం, చీరాల మండలం.

R21) : మల్లెల.సతీష్ కుమార్
S/o లేటు యల్ల మందయ్య,
Door No : 12-113, పోతురాజు శిలదగ్గర ,
ఈపురుపాలెం, చీరాల మండలం.

R23) : కోలా దేవికారాణి
W/o వెంకటేశ్వర్లు
D/o లేటు యల్లమంద
పర్చూరు, పర్చూరు మండలం.

పై నెంబరు పిటిషనులో 3, 21,మరియు 23వ రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ నిమిత్తం ది. 16-9-2025 వ తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు విషయం మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషములకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

జిల్లాకు వచ్చిన యూరియా ఎక్కడ..?

వ్యవసాయాధికారుల దగ్గర లేని లెక్కలు



ఎరువుల పంపిణీని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి జెసి గంగాధరగౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో పంటల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 20వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 21,609 టన్నుల యూరియా జిల్లాకు వచ్చింది. బాపట్ల జిల్లాలో చేరి ఉన్న పాత ప్రకాశం జిల్లాలోని చీరాల, పర్చూరు, అద్దంకి వ్యవసాయశాఖ ఏడిల పరిధిలోని 13 మండలాల్లో వరి సాగు ఆలస్యంగా సాగు జరుగుతుంది, కనుక సదరు మండలాల్లో ఇప్పుడు యూరియా అవసరం లేదు. అందువలన జిల్లాకు వచ్చిన యూరియా అంతా రేపల్లే, బాపట్ల వ్యవసాయ డివిజన్లకు పంపారు. ఇలా సుమారు ఇప్పటి వరకు 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఈ డివిజన్లకు వెళ్ళింది. సీజన్ అవసరాల కోసం వచ్చిన యూరియా అంతా జూన్, జూలై, ఆగస్టు నెలల్లోనే అంతా పక్కదారి పట్టింది. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్లు భావిస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 2.24 లక్షల ఎకరాలలో రైతులు వరి సాగు ప్రారంభించినట్లు తెలుస్తుంది. గతేడాది కన్నా 5 వేల ఎకరాల్లో సాగు అదనంగా జరిగింది. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 21,609 టన్నుల యూరియా జిల్లాకు వచ్చిందని అన్ని గ్రామాలలోని రైతులకు పంపిణీ చేశామని అధికారులు చెబుతున్నారు. రేపల్లె వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.20 లక్షల ఎకరాలు వరి పంట సాగు ప్రారంభం కాగా, 5,660 టన్నుల యూరియా రైతులకు చేరినట్లు చెబుతున్నారు. బాపట్ల వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.25 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేపట్టే అవకాశం ఉన్నందున 4,576 టన్నుల యూరియాను రైతులకు ఇచ్చారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధీనంలో 230 టన్నుల యూరియా, డిసిఎంఎస్ వద్ద 500 టన్నులు, సహకార శాఖ వారి వద్ద 530 టన్నుల యూరియా అందుబాటులో ఉందంటున్నారు. ఇలా చూస్తే 11,496 టన్నులు లెక్క తెలుతుంది. జిల్లాకు వచ్చిన యూరియా మొత్తం 21,609 అయితే మిగిలిన 10,113 టన్నుల యూరియా ఎక్కడ ఉన్నట్లు అర్థం కాదు.ప్రభుత్వ గోదాముల్లో ఉందా లేక ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఉందా, బ్లాక్ మార్కెట్ లోకి తరలి వెళ్ళిందా.సంబంధిత అధికారులెవరు వివరాలు చెప్పేందుకు సిద్దంగా లేరు.ఒక రోజు 20 వేల టన్నుల యూరియా రైతులకు ఇచ్చాం అంటారు. మరో రోజు 16 వేల టన్నుల యూరియా పంపిణీ చేశామంటారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులోనే ఉందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని చెబుతారు.రైతులు యూరియా కోసం వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాకు ఈ నెల 12 లోపు 6 వేల టన్నుల యూరియా వస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం రేపల్లే వ్యవసాయ డివిజన్‌లోనే యూరియా కోసం రైతుల డిమాండ్ అధికంగా ఉంది.సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల చుట్టూ రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యూరియా లెక్కలు తేల్చి అవసరమైన రైతులందరికి యూరియా అందే చర్యలు అధికారులు చేపట్టాల్సి ఉంది.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి: చీమకుర్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు మినీ స్టేడియంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోరటి శ్రీను, వారెళ్ళ శ్రీనివాస రావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను పురస్కారాలతో అభినందించారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం విశ్వభారతి, యు బ్రహ్మయ్య, ఎంఫణి కుమార శర్మ, జె.యాకోబు, వాకా వెంకటేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, ఇటీవల ఉత్తమ కమిషనర్‌గా ఎంపికైన మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలలో రోటరీ క్లబ్ నాయకులు ముప్పూరి చలమయ్య, గొల్లపూడి వెంకటరావు, పి శ్రీనివాసు మూర్తి, యడ్లపల్లి సురేష్, ఏ శ్రీనివాసరావు, నాగల సత్యం, పి ఆదినారాయణ రెడ్డి, కడవ రామకృష్ణ, జి చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చీరాలలో ర్యాప్ ముఠా అరెస్టు

నిందితులంతా కర్ణాటకు చెందిన వారే

రూ.14 లక్షల నగదు, కారు, 2 ఫోన్లు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మోయిన్

ప్రజాశక్తి-చీరాల

తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని ఓ నగల వ్యాపారిని నమ్మించి మోసం చేసిన కేసులో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం చీరాల డీఎస్పీ మోయిన్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటకకు చెందిన నాగరాజు అనే బంగారం వ్యాపారికి కొప్పల్ జిల్లా గంగావతి గ్రామానికి చెందిన సాతుపాటి యువరాజు ఫోన్ చేసి తమ వద్ద బంగారం ఉందని తక్కువ ధరకే ఇప్పిస్తామని నమ్మబాలికారు. నిజమని భావించిన నాగరాజు అతని సోదరుడును గత నెల ఆగస్టు 20న చీరాల ఆటోనగర్‌కు వచ్చారు. యువరాజు వారిద్దరికీ బంగారు ఆభరణాలు చూపించి బేరం కుదుర్చుకున్నాడు. శనివారం నాగరాజు అతని సోదరుడు కర్ణాటక నుంచి చీరాలకు రూ.14 లక్షల నగదుతో వచ్చారు. యువరాజు ఆటోనగర్‌లోని రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న పొలాల వద్దకు వారిని తీసుకెళ్లాడు. అక్కడ మరో ఆరుగురు బేతాడి శశి కుమార్, నాగరాజు, దొడ్డ గజ్జిలేరు కిషోర్ కుమార్, ఎస్ రవికుమార్ కావాటి హరీష్, చప్పిడి మురళీకృష్ణలు నాగరాజును కత్తితో బెదిరించి డబ్బు తీసుకొని నరసరావుపేట మీదగా పరారయ్యారు. నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ముఠా కదలికలను గుర్తించి, దోర్నాల వద్ద నిందితులను పట్టుకున్నారు. రూ.14 లక్షల నగదు, కారు, 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నేరం జరిగిన 24 గంటల్లో ముఠాను పోలీసులు అరెస్టు చేయడంతో రూరల్ సిఐ శేషగిరి రావును, ఎస్సై చంద్రశేఖర్, వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

కరేడు రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం

విద్యార్థి, యువజన జెఎసి అధ్యక్షులు రాయపాటి జగదీష్



మాట్లాడుతున్న విద్యార్థి జెఎసి అధ్యక్షులు రాయపాటి జగదీష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కరేడు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ హెచ్చరించారు. ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జెఎసి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాయపాటి జగదీష్ మాట్లాడుతూ కరేడు ఉద్యమానికి ప్రకాశం జిల్లా ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటామని ప్రతి ఒక్క గ్రామానికి కరేడు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తు చేస్తామన్నారు.

పలు తీర్మానాలు ఆమోదం

కరేడులో ఇండో సోలార్ వద్దని, దొనకొండ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని విద్యార్థి జెఎసి పలు తీర్మానాలు ఆమోదించారు. కరేడులో ఇండో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయటానికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశంలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 77 రద్దుచేసి సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని తీర్మానించారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని, రాష్ట్ర జెఎసి మహాసభ నాగార్జున యూనివర్సిటీలో అక్టోబర్ 5న జరపాలని తీర్మానించారు. కార్యక్రమంలో యువజన జెఎసి ఉపాధ్యక్షులు రాజీవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిత్తరి నరేష్ విద్యార్థి జెఎసి జాన్సన్, సూర్య కృష్ణ, ఈస్టర్ సూపర్ అశోక్, వినోద్, నారాయణ పాల్గొన్నారు

బాపట్ల వైద్య కళాశాల పనులు పునాదుల దశలోనే..

(మొదటిపేజీ తరువాయి)

2025-26 విద్యాసంవత్సరం నుంచి బాపట్ల వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. కానీ అప్పటి నుంచి పనులు అరకొరగానే సాగాయి. భవనాల కోసం కేటాయించిన స్థలం లోతట్టు ప్రాంతంలో ఉన్న కారణంగా మెరక చేసేందుకు ఏడాది కాలం పట్టింది. నాబార్డు నుంచి రుణం కూ డా పొందారు. పనుల జాప్యం కారణంగా ఆ నిధులు పక్కదారి పట్టాయి. ఈ పనులు చేపట్టిన మేఘా సంస్థకు రావలసిన బిల్లులు గత ప్రభుత్వం హయాంలోనే నిలిచిపోవడంతో వైద్య కళాశాల నిర్మాణ పనులు పునాదుల్లోనే ఆపేశారు. బాపట్ల వైద్య కళాశాల ప్రధాన భవనం పనులు పునాదులు పూర్తి అయి పిల్లర్ల దశలో ఉండిపోగా,మిగతా పనులు పునాది దశను మాత్రమే దాటాయి.

గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సదరు సంస్థ ఇక్కడి మిగిలి ఉన్న సామగ్రితో సహా వెళ్లిపోవడం జరిగింది. గడిచిన ఏడాది కాలంగా స్థానిక ప్రజాప్రతినిధులు బాపట్ల వైద్య కళాశాల విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయితే వైద్య కళాశాలను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో చేపట్టడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ మేరకు మంత్రివర్గ తీర్మానం కూడా చేశారు. పీపీపీ పద్ధతి అంటే ప్రైవేటు రంగంలోకి బాపట్ల వైద్య కళాశాల వెళ్ళినట్లే.. ఇలాంటి నిర్ణయం వల్ల సామాన్యులకు ఉచిత వైద్యం అందే పరిస్థితి ఉండదు. ఓపి నుంచి పరీక్షలు, చికిత్సలకు నగదు చెల్లించాల్సిందే.. జిల్లా ప్రజానీకానికి వైద్య విద్య, ఉచిత వైద్యం, ఉపాధి అవకాశాలు లభించాలంటే వైద్య కళాశాలను ప్రభుత్వ నిధులతోనే నిర్మించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బాపట్ల వైద్య కళాశాల విషయమై జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బాపట్ల వైద్యశాల కోసం ప్రభుత్వ నిధులు సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

గుండ్లకమ్మలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు : గుండ్లకమ్మ డ్యాంలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లవరంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై వివరాల ప్రకారం కొరిసపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన పుట్ట రాఘవరావు (40) గుండ్లకమ్మ డ్యాంలో పడి మృతి చెందాడు. మృతుడి తమ్ముడు చక్రవర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట సైదులు తెలిపారు.

మోటార్ బైక్‌ను ఢీకొన్న కారు

భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మోటారు బైకును కారు ఢీకొని భార్యాభర్తలకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం శింగరాయకొండలోని కందుకూరు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద జరిగింది. కందుకూరుకు చెందిన శంకరయ్య ఆయన భార్య నాగేంద్రం మోటార్ బైక్ మీద వెళుతుండగా అతి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో శంకరయ్య నాగేంద్రానికి తీవ్ర గాయాలయ్యాయి. శంకరయ్యకు తలకు గాయం కాగా నాగేంద్రమ్మకు కాలికి గాయం కావడంతో 108 వాహనంలో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఘటన స్థలాన్ని పోలీసుల సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలింగ్‌ను ఢీకొన్న టిప్పర్



రైలింగ్‌ను ఢీకొన్న టిప్పర్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

నిద్ర మత్తులో ఉన్న టిప్పర్ డ్రైవర్ రైల్వే ట్రాక్‌పై ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి రైలింగ్ ఢీ కొట్టిన ఘటన మండల పరిధిలోని రాయవరంలో గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్‌పై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అందిన వివరములు ప్రకారం.. ఒంగోలు నుంచి మార్కాపురం పట్టణం వస్తున్న టిప్పర్ తెల్లవారుజామున డ్రైవర్ వాహనాన్ని నడుపుతూ చిన్నగా నిద్రలోకి జారుకున్నాడు. ఈ క్రమంలో సరిగ్గా ప్రమాద స్థలి వద్దకు రాగానే ఒక్కసారిగా టిప్పర్ వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ సైడ్ రైలింగ్‌కి ఢీకొంది. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్‌తో పాటు అందులో ఉన్న క్లీనర్ ఒక్కసారిగా కిందకు దూకేశారు. దీంతో ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదు. మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై అంకమరావు టిప్పర్ వాహనాన్ని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు.

ట్రంప్ విధానాలను తిప్పికొట్టాలి..

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలను కాపాడుకోవాలన్నారు. ప్రధానంగా వస్త్ర పరిశ్రమలపై ఆధారపడి జీవించే లక్షలాది మంది ప్రజలకు ఉపాధి దెబ్బతీనే పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఇతర భారతీయ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలతో కలిసి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, న్యూ డెమోక్రసీ ఎమ్ ఎల్ నాయకులు మేకల ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు, కొండయ్య, శరత్, కోటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకుడు బుచ్చిరాజు, వైయస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవి, సిపిఐ, కాంగ్రెస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాసరావును కలిసిన గోపి



పల్లాను సన్మానిస్తున్న గోపి

ప్రజాశక్తి-సిఎస్.పురం

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును ప్రకాశం జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు తోడేటి గోపి బెంగళూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను గురించి గోపిని అడిగి తెలుసుకున్నారు. పార్టీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పనిచేయాలన్నారు. ఆయన వెంట పత్తిపాటి ఆంజనేయులు, కె.నాగేశ్వర రావు, సాంబశివ రావు, గోపి మిత్రబృందం శ్రీనివాసరావును కలిశారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రారంభించాలి

సంఘం జిల్లా మహాసభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు డిమాండ్

ప్రజాశక్తి - బాపట్ల

భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలని ఎపి బిల్డింగ్, ఇతర నిర్మాణరంగ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా 1996లో సంక్షేమ బోర్డు ఏర్పడిందని అన్నారు. ఈ బోర్డు ద్వారా నిర్మాణ కార్మికులకు కొన్ని సంక్షేమ పథకాలు అమలు జరుగుతుండగా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో సంక్షేమ పథకాలు నిలిపివేశారని అన్నారు. ఈ సంక్షేమ బోర్డుకు కార్మికుల ద్వారా సెస్ సేకరకు ప్రభుత్వాల నుంచి రూ.ఒక్క కూడా జమ కావట్లేదని అన్నారు. అలాంటి బోర్డును ప్రభుత్వాలు తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నాయని ఆరోపించారు. సుప్రీంకోర్టు సంక్షేమ బోర్డును ఆపటానికి రాష్ట్రాలకు సంబంధం లేదని అన్నారు. ఆ మొత్తాన్ని ఇతర పథకాలకు వినియోగించరాదని తీర్పు ఇచ్చినప్పటికీ గతంలో చంద్రబాబు, ఆ తర్వాత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు సంక్షేమనిధిని ఇతర పథకాలు మళ్ళించారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయని అన్నారు. గత ఎన్నికల ముందు నేడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అది నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 15న విజయవాడ కార్మిక కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని అన్నారు. ఈ ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి జె ధర్మరాజు అధ్యక్ష వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, పి పోలిరెడ్డి, శ్రీనివాసరావు, బాబు, వెంకట్రావు, ఎస్‌కె నాగూర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌వి నరసింహారావు



మధ్యాహ్న భోజన కార్మికుల సభలో మాట్లాడుతున్న రమాదేవి

కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జిల్లా మహాసభలో ఆమె మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్ల తరబడి చిన్నపిల్లలు, విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పిస్తూ సకాలంలో బిల్లులు రాకపోయినా అప్పులతో సతమవుతున్నారని అన్నారు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనం రూ.3వేలు మాత్రమే చెల్లిస్తుందని అన్నారు. నేటి ధరల అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక మండలాల్లో మధ్యాహ్న భోజన కార్మికులను రాజకీయ వేధింపుల కారణంతో తొలగిస్తున్నారని అన్నారు. 20, 25ఏళ్ళుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరైన చర్య కాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని చెప్పారు. సమావేశానికి సునీత అధ్యక్ష వహించారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, జిల్లా నాయకులు నాగలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, కోటేశ్వరమ్మ, సునీత పాల్గొన్నారు.



రమేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

వైసిపి నేతల నివాళి

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలంలోని తాడిగిలపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పిల్లి ప్రేమరాజ్ తండ్రి వైసిపి సీనియర్ నాయకులు పిల్లి భూషణం శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి పిల్లి భూషణం మృతదేహానికి నివాళులర్పించారు. తోకలవారిపాలెం సర్పంచ్ తురిమెళ్ళ కృష్ణమోహన్ తండ్రి రమేషు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. రమేష్ చిత్రపటానికి, సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూలమాలు వేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద తాత్కాలికంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న 11 కుటుంబాలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. రోటరీ కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, తాళ్లూరి సాంబశివరావు, కొర్రపాటి కాజారావు, చెన్నుపాటి బసవరాములు, జాష్టి సాంబశివరావు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో స్కీం వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగిన సిఐటియు సమావేశంలో జిల్లా నాయకులు ఎం వసంతరావు మాట్లాడారు. స్కీం వర్కర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గతంలో ఆశా కార్యకర్తలకు నెలకు రూ.2,700 కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదని, ఇటీవల రూ.700 పెంచి రూ.3500 చేశారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు పెంచారని చెప్పటమే కానీ ఆచరణలో అమలు చేయలేదని అన్నారు. పెంచిన రూ.700 కలిపి రూ.3,500 ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని కోరారు. పెండింగులో ఉన్న వేతన బకాయిలు మొత్తం ఇవ్వాలని అన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు హెల్త్ అలవెన్స్ కింద పెంచిన రూ.4 వేలు అమలు చేయాలని అన్నారు. ఎంపిడిఒ ద్వారా వెంటనే ఆ జిఒను పంచాయతీలో అమలు చేయించి గ్రీన్ అంబాసిడర్లకు రూ.10 వేల వేతనం ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. 42 రోజులపాటు ధర్నాలు చేసిన అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వేతనాలతో పాటు అనేక సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు ఐక్యంగా ధర్నాలు చేశారని, ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని అన్నారు. ఈ నెల 14న సిఐటియు మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సిఐటియు నాయకులు



అమర జీవి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నరేంద్రవర్మ

అమరజీవి విగ్రహం ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

ప్రజాశక్తి - బాపట్ల

అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగులు విగ్రహం, స్మృతివనం, మ్యూజియం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమరజీవి స్మృతి వనం ఏర్పాటుకు 6.8 ఎకరాలు భూమిని కేటాయించడం అభినందనీయమని అన్నారు. పొట్టి శ్రీరాములు, చంద్రబాబు చిత్రపటాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రెయ, బంగారు బాబు, బూర్లె రామ సుబ్బారావు, ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు కొత్తమాసు సత్యనారాయణ పాల్గొన్నారు.


నల్లబర్లీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పాలెపు సాంబయ్య అధ్యక్షత వహించారు. రైతుల వద్ద మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన నల్లబర్లీ పొగాకు బకాయిలను రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని, మండలంలో ఎరువులు, యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, యద్దనపూడి బ్రాంచ్ కాలువకు సాగర్ నీరు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన వాటిని పరిష్కరించే దిశగా తహశీల్దారు చర్యలు కోవడంలేదని అన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బత్తుల హనుమంతరావు, వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బోడెంపూడి సూరిబాబు, నాగేశ్వరరావు, గొట్టిపాటి శేషాద్రి, మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కందిమళ్ల రామకోటేశ్వరరావు



జడా కటాక్షమ్మను సన్మానిస్తున్న సుధాకర్

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు కంకణాల శ్రీనివాసరావు, జడ కటాక్షమ్మను సంతనూతలపాడు కాంగ్రెస్ ఇన్చార్జి పసుమర్తి సుధాకర్ ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ముప్పవరంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు లేకపోతే సమాజమే లేదని అన్నారు. చదువు లేకపోతే భవిష్యత్తు లేదని అన్నారు. తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో ఇష్టమని అన్నారు. తనకు చదువు నేర్పిన జడ సుందర్రావు మాస్టారు అంటే అమితమైన అభిమానమని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, తమ బిడ్డలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ రవి సుందర్, బాబురావు, సోమరాజు, దయానందం, సుగుణాకర్, చిన్నారావు, పౌలేష్, మోదేపల్లి మాజీ ఎంపీటీసీ వర్ధనరావు, కరుణాకర్, లింగరాజు, కమలాకర్, జోయల్, నాగేశ్వరరావు, శ్యాంబాబు పాల్గొన్నారు.

ఎజిపి రామకోటయ్యకు సత్కారం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఎజిపిగా నియమితులైన సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్యను మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, పుట్టావారిపాలెం సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్, తెలుగుదేశం మండల నాయకులు చేవూరి వాసురెడ్డి ఆదివారం సత్కరించారు. అద్దంకిలో రామకోటయ్య నివాసంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



రామకోటయ్యను సత్కరిస్తున్న టిడిపి నాయకులు




మాట్లాడుతున్న చుండూరు రవిబాబు

రైతు సంక్షేమంలో కూటమి ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రైతు సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందినట్లు వైసిపి నాయకులు ఆరోపించారు. ఆదివారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జి మేరుగ నాగార్జున, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి చుండూరు రవిబాబు మాట్లాడారు. రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 9న జిల్లా లోని మూడు ఆర్‌డిఓ కేంద్రాల్లో ఆర్‌డిఓలకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబందించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శులు కేవి రమణారెడ్డి, పాలడుగు రాజీవ్, వై.వెంకటేశ్వర్లు, బోట్ల సుబ్బారావు, నగరకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



కృష్ణారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట

శత జయంతి వేడుకల్లో ఎంపీ మాగుంట

గ్రంథాలయ ఆధునీకరణకు రూ.5 లక్షలు విరాళం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కీర్తిశేషులు మండల వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. చెన్నైలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో మండల వెంకట కష్ణారావు శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తొలుత మండల వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భవనంలో ఉన్న గ్రంథాలయ ఆధునీకరణ, భవన మరమ్మతులకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సొంత నిధులు ఐదు లక్షల రూపాయలు కేటాయించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కమిటీ చైర్మన్ కాకుటూరి అనిల్ కుమార్ రెడ్డి, కమిటీ కార్యదర్శి, కోశాధికారి ద్రావిడ దేశం వి.కష్ణారావు, ప్రముఖ సినీ రచయిత భువనచంద్ర, డాక్టర్ సిఎంకె రెడ్డి పాల్గొన్నారు.

12న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డులోని పాత జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని జడ్పీ సిఈఓ బి.చిరంజీవి తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశానికి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

గృహ రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎస్‌బిఐ ఒంగోలు బిజినెస్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక గృహ రుణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నాడు నగరంలోని రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్‌లో ఉదయం నడకకు వచ్చిన వారికి బ్యాంకు అధికారులు గృహ రుణాలు, బిజినెస్ లోన్లు, పర్సనల్ లోన్లు, గోల్డ్ లోన్లు తదితర ఋణ సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఎం పి. శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో విద్యారంగం వెనుకబాటు

- ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని చేస్తున్నారు..
- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు



మాట్లాడుతున్న కొమ్మొజు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ విధానాల వల్ల వెనకబాటుకు గురవుతున్న విద్యారంగంలో సమస్యలు పరిష్కరించకుండా.. ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన యుటిఎఫ్ బాపట్ల జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి కొమ్మొజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కష్ణా, గుంటూరు, తూర్పు పశ్చిమ రాయలసీమ ఐదు ప్రాంతాలలో సెప్టెంబర్ 15 నుండి 19వ వరకు రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, కోశాధికారి యం.వెంకటేశ్వరరెడ్డి నివేదికలు ప్రవేశ పెట్టగా కౌన్సిల్లో చర్చించి ఆమోదం తెలిపారు. తొలుత ఇటీవల మరణించిన ఉపాధ్యాయులకు సంతాపం తెలియజేశారు. ఇటీవల బాపట్ల జిల్లా గేయం పాడిన బాపట్ల జిల్లా డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ సంజయ్‌ను దుశ్శాలువాతో సత్కరించారు. యుటిఎఫ్ రణభేరి పోస్టర్‌ను కొమ్మొజు శ్రీనివాసరావు ఉపాధ్యాయులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పాపారావు ,ఉపాధ్యక్షులు బిక్షాల బాబు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్, ఆడిట్ కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు

వలీసాహెబ్ సేవలు చిరస్మరణీయం



ర్యాలీలో పాల్గొన్న జర్నలిస్టులు, యర్రగొండపాలెం ప్రజలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు డాక్టర్ వలీసాహెబ్ మృతి ఈ ప్రాంత విలేకరులకు, పేద ప్రజానీకానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని నియోజక వర్గంలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, స్నేహితులు అన్నారు. వలీసాహెబ్‌తో జర్నలిస్టులు గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం యర్రగొండపాలెంలో 'వలీ అన్న యాదిలో' అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని మాచర్ల రోడ్డులో ఉన్న వలీసాహెబ్ వైద్యశాల నుండి ఆర్‌అండ్‌బి బంగ్లా వరకు జోహార్లు తెలుపుతూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాలో ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ వలీసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ వలీసాహెబ్ సిపిఎం నాయకుడిగా పేద ప్రజల సమస్యలను పరిష్కరించటంలో కీలకపాత్ర పోషించారని, డాక్టర్‌గా వైద్య సేవలు అందించి ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పేదలకు తక్కువ ఖర్చుతో చికిత్సలు అందించి.. మంచి పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. జర్నలిస్టు వత్తిలోకి నూతనంగా వచ్చిన ఎంతో మంది యువతను ప్రోత్సహిస్తూ, వార్తల విషయంలో సలహాలు, సూచనలు ఇస్తూ అనేక మంది విలేకరులను తయారు చేసి వారికి మార్గదర్శకునిగా నిలిచారని అన్నారు. అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా దురదష్టకరమని కన్నీరు పెట్టుకున్నారు. వలీసాహెబ్ ఆశయాలని కొనసాగిద్దామని అన్నారు. అనంతరం వలీసాహెబ్ పేరు శాశ్వతంగా ఉండేలాగా పట్టణంలో స్మారక స్తూపం, విలేకరులకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు, ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయించుకొని వాటికి వలీసాహెబ్ పేరు పెట్టుకోవాలని తీర్మానం చేసి.. నియోజకవర్గ విలేకరులు అందరూ సంతకాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు టిసిహెచ్. చెన్నయ్య, ఆర్యవైశ్య నాయకుడు డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావు, బాషా, పాశం వెంకటేశ్వర్లు, సీనియర్ పాత్రికేయులు నంద్యాల పార్థసారథి, బంకా శ్రీనివాసరావు, ప్రకాష్, ఏడుకొండలు, బాజీ, రసూల్‌ఖాన్, సర్దార్, శేఖర్, వలీ, రియాజ్, శంకర్, చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తం, క్రిష్టయ్య, ఉప్పాలపాటి యేసేబు, వెంకట్‌రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల విలేకరులు, వలీసాహెబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి -సిఎస్‌పురం రూరల్

కార్మికులు ఐకమత్యంగా కలిసి పోరాటాలు సాగించినప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి అన్నారు. సిఐటియు 5వ మండల మహాసభ సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగా కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం రాజీలేని పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు బలోపేతం కోసం కార్మికులు కలిసి రావాలని కోరారు. సిఐటియు బలోపేతం ప్రభుత్వానికి హెచ్చరికలా, కార్మికులకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు. స్కీం వర్కర్లను సంస్థ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక వర్గాలకు ధరల భారం లేకుండా చూడాలని, విద్య వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, రోజువారి వ్యాధులను కూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని, పేద ప్రజల సంక్షేమం కోసం శాశ్వత పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, సీనియర్ నాయకులు ఎస్.తిరుపతిరెడ్డి, బి జాకబ్, ఎస్ తిరుమలమ్మ, నాగమ్మ, పెద్దక్క, అనురాధ, చల్లగాలి నిషా, ఖాజారసూల్, రామలింగయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకార వేడుకల్లో శిద్దా రాఘవరావు

మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టండి

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా కేబినెట్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆకాంక్షించారు. ఒంగోలు పాటిబండ్ల గోపాల స్వామి కన్వెన్షన్ హాలులో ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 8వ కేబినెట్ ప్రమాణ స్వీకార వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో అతిథిగా పాల్గొన్న ఎమ్‌జెఎఫ్ లయన్,మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు పాల్గొని కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి శిద్దా రాఘవరావును లయన్స్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో కొత్త జిల్లా గవర్నర్ సిహెచ్ హరి ప్రసాద రావు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ పర్వతనేని సుభాష్ బాబు, వైస్ గవర్నర్ రావిపూడి లక్ష్మి నారాయణ, సెక్రటరీ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, కోశాధికారి సోమేపల్లి వెంకటేశ్వర్లు, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ

వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ చాపల వంశీకష్ణ సేవలు అభినందనీయమని క్విస్ కాలేజ్ చైర్మన్ నిడమానూరి నాగేశ్వరరావు తెలిపారు.. ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా స్థానిక చెన్నకేశవ స్వామి లేఅవుట్ ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరంలో సుమారు 287 మందికి ఉచితంగా బిపి ,షుగర్, ఈసిజి, ఎముకల పట్టుత్వ పరీక్ష, పల్మాక్షి మీటర్ పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఎముకలు ,కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్ ,మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వ వైఫల్యం



బి.ఆర్ గౌస్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులను దిక్కుతోచని స్థితిలో కూటమి ప్రభుత్వం నెట్టివేసిందని, ఈ విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ విమర్శించారు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులను సొసైటీలు, ఆర్‌బికెల ద్వారా సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ గౌస్ డిమాండ్ చేశారు.



ఎరువులు పంపిణీ చేస్తున్న రేపల్లె ఎఒ ఎ మహేష్‌బాబు

అందుబాటులో యూరియా నిల్వలు

ఎఒ మహేష్‌బాబు

ప్రజాశక్తి- రేపల్లె

మండలంలోని యూరియా అన్ని గ్రామాల్లోకి అందుబాటులోకి వస్తుందని, రైతులు అధైర్య పడద్దని ఎఒ ఎ మహేష్ బాబు పేర్కొన్నారు. విశ్వేశ్వరం, వడ్డీవారిపాలెం గ్రామాల్లో రైతులకు యూరియా ఆదివారం పంపిణీ చేశారు. ఒకటి, రెండు రోజుల్లో అన్ని సొసైటీలకు, గ్రామాల్లో యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. నానో యూరియా, నానో డీఏపీ గురించి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా బస్తాల కన్నా నానో యూరియా వినియోగించుకోవడం మంచిదని తెలిపారు. నానో యూరియా నైట్రోజన్ వినియోగ సామర్ధ్యంను గణనీయంగా పెంచుతుందని తెలిపారు. నానో డీఏపీని మొక్కలు క్రియాశీల అభివృద్ధి దశలో ఉన్నప్పుడు సరైన మోతాదులో నీటితో కలిపి ఆకులపై పడేలా పిచికారీ చేయాలన్నారు.

పంగులూరు : మండలంలో ప్రస్తుతం 94 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు తహశీల్దారు పి సింగారావు, ఎఒ డి సుబ్బారెడ్డి ఆదివారం తెలిపారు. సాధారణ వరి సాగు 122 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 40 హెక్టార్లలో వరి నాట్లు వేసినట్లు తెలిపారు. వరి సాగు పూర్తిగా మొదలు కాలేదని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు యూరియా తగినంత నిల్వ చేసినట్లు చెప్పారు. అలవలపాడులోని పృద్వి ఎఫ్‌ఈఓ దగ్గర 36.225 మెట్రిక్ టన్నులు, వెంకటరమణ ట్రేడర్స్ దగ్గర 15.165 మెట్రిక్ టన్నులు, సాయి శ్రీనివాస ట్రేడర్స్ దగ్గర 10.17 మెట్రిక్ టన్నులు, పంగులూరులోని మన గ్రోమోర్ సెంటర్ దగ్గర 13.005 మెట్రిక్ టన్నులు, హనుమాన్ ట్రేడర్స్ దగ్గర 1.89 మెట్రిక్ టన్నులు, పంగులూరు 1వ రైతు సేవ కేంద్రం దగ్గర 9.0 మెట్రిక్ టన్నులు, చందలూరు రైతు సేవ కేంద్రం దగ్గర 9.0 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్టు చెప్పారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఎవరు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. అవసరానికి అనుగుణంగా సరఫరా చేస్తామని తెలిపారు. పంట సాగు చేసిన రైతులు అవసరం మేరకే తీసుకెళ్లాలని కోరారు.

మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) లకు ధరఖాస్తు చేసుకొనుటకు ఆపఖలైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ కార్యాలయ వెబ్ సైటు www.bse.ap.gov.in లో ఈనెల 4 నుండి అందుబాటులో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదివారం తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 7న జరుగనున్న మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష నమోదుకు ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు. విద్యార్థి ఆధార్ కార్డులో ఉన్న విధంగానే విద్యార్ధి పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, జెడ్‌పి, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50లక్షల లోపు ఉన్న విద్యార్థులు ఈ పరీక్ష వ్రాసేందుకు అర్హులని తెలిపారు. ధరఖాస్తుకు ఏ విధమైన ధృవపత్రాలు అవసరం లేదన్నారు. పరీక్ష వ్రాసే సమయంలో అన్ని ధృవపత్రాలు తప్పకుండా సిద్ధం చేసుకోవాలని అన్నారు. పరీక్ష రుసుం ఓసి, బిసి విద్యార్థులకు రూ.100, ఎస్సి, ఎస్టి విద్యార్ధులకు రూ.50, ఆన్‌లైన్ దరఖాస్తులు పొందుపరిచిన విధంగా ఎస్‌బిఐ కలెక్ట్ లింకు ద్వారా మాత్రమే పరీక్ష రుసుం చెల్లించాలని తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్ సైటు www.bse.ap.gov.in ద్వారా గాని, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గాని తెలుసుకోవాలని సూచించారు.

విషజ్వరాలతో మంచం పట్టిన ప్రజలు

- ప్రభుత్వ, ప్రవేటు వైద్యశాలల్లో జ్వరపీడితులు
- రక్త పరీక్షల కేంద్రాల్లో ధరల పట్టికలు లేవు
- పేదల జీవితాలపై వైద్య ఖర్చుల భారం

ప్రజాశక్తి - అద్దంకి

ఇటీవల కురిసిన వర్షాలు అధిక ఎండలతో ప్రజలు అంటు వ్యాధులకు గురయ్యారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఉప కేంద్రాల పరిధిలో టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో పిల్లల నుండి వృద్ధుల వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో జ్వర పీడితులతో మంచాలన్నీ నిండిపోయాయి. వైద్యులు శక్తివంచన లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారు. అద్దంకి, బల్లికురవ మండలాల్లోని గ్రామాల నుండి చిన్న పిల్లలతో సహా విద్యార్థులు కూడా జ్వరాలు రావడంతో వైద్యశాలకు చేరి చికిత్స పొందుతున్నారు.

వైద్యాధికారులు సలహాలు ఇవ్వాలి

సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది పట్టణ, శివారు ప్రాంతాల్లో అధికంగా జ్వరాలు రావడంతో ఎలా అరికట్టాలనే అంశాలపై ఆరోగ్య సూత్రాలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో దోమపోటు అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే



సామాజిక ఆరోగ్య కేంద్రంలో జ్వర పీడితులు అధికం

కొంతమేర జ్వరాల బారిన పడకుండా జాగ్రత్త పడే అవకాశం ఉంది.

అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వందల సంఖ్యలో ఓపీలు వస్తున్నాయి. ఇన్ పేషెంట్లు ఉంటారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఎవరికి వారే యమునా తీరు అనే చందంగా సిబ్బంది పనితీరు ఉంది.

వైద్యశాల పరిసరాల్లో అపరిశుభ్రత

సామాజిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు అపరిశుబ్రంగా మారాయి. ఎక్కడ పట్టితే అక్కడే వ్యర్థ పదార్థాలు, చెత్తతో కూడి ఉన్నది. ఇటీవల కొంత భాగం శుభ్రం చేసినప్పటికీ మరికొంత భాగం అలానే వదిలేశారు. పరిశుభ్రతంగా ఉంటేనే దోమలు పెరుగుతున్న ఈ రోజుల్లో ఆరోగ్య కేంద్ర పరిసరాల్లో అపరిశుభ్రంగా ఉంటే రోగులు దోమలతో అల్లాడిపోతున్నారు. దోమలతో మరింత రోగాలు వచ్చే ప్రమాదం ఉందని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గోపాలపురంకు చెందిన తుపాకుల ప్రభావతి గత మూడు రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ ఉంది. వైద్యులు, సిబ్బంది జాగ్రత్తగా చికిత్స అందిస్తున్నప్పటికీ పూర్తి ఆరోగ్యంగా లేదని తెలిపారు. బల్లికురవ మండలం కొమ్మినేని వారిపాలెంకు చెందిన ఎల్ జ్యోతి 4వ తరగతి చదువుతుంది. గత నాలుగు రోజుల నుండి టైఫాయిడ్ జ్వరం రావడంతో అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు తెలిపింది. భవనంలో మంచాలు ఖాళీ లేకపోవడంతో పంచలోనే మంచాలు వేసి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



చికిత్స పొందుతున్న బాలిక

క్రీడాకారులకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - నగరం



బాల్ బ్యాట్మింటన్ శిక్షణ ప్రారంభిస్తున్న దృశ్యం

స్థానిక బాల యేసు ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జూనియర్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు శిక్షణ శిబిరం ఆదివారం ప్రారంభించారు. అనంతపురం జిల్లా బత్తులపల్లి మండలం రామాపురంలో ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించే అంతర జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు పాల్గొంటారని బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి చందనం శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు చింతల శ్రీకాంత్ సౌత్ సెంట్రల్ రైల్వే, బాల యేసు పాఠశాల యాజమాన్యం సహాయ సహకారంతో శిక్షణ నిర్వహిస్తున్నట్లు పిఈటి వైవి గోపయ్య తెలిపారు. ఈ శిక్షణా శిబిరానికి సహాయ సహకారాలు అందిస్తున్నవారిని అభినందించారు. జిల్లా జట్టులో ఎ సమీరా (వినుకొండ), ఎం లుదియా (వినుకొండ), వి హస్మిత (నగరం), వి దివ్య (వినుకొండ), యు బసవరాగీ (వినుకొండ), బి దేవమణి (వినుకొండ), కె కావ్య (వినుకొండ), ఎన్ సమీరా (నగరం), బి శరణ్య (నరసరావుపేట), స్టాండ్ బాయ్ ఆర్ రత్నకీర్తన (వినుకొండ), వి సుమ (చీకటివారి పాలెం) శిక్షణ శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్స్ సునా, హెచ్ఎం సిస్టర్ సజీవ, ముత్తుపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల పిడి పి ఆంజనేయులు పాల్గొన్నారు.

నానో ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - చెరుకుపల్లి



నానో ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఎడిఎ లక్ష్మి

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు నానో ఎరువులు ఉపయోగించాలని ఎడిఎ లక్ష్మి సూచించారు. మండలంలోని కావూరు పిఎసిఎస్ వద్ద రైతులకు అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. సదస్సుకు ఎఒ ఎండి ఫారూఖ్ అధ్యక్షత వహించారు. సభలో ఆమె మాట్లాడుతూ సాంప్రదాయ ఎరువులకు బదులుగా 2వ లేదా 3వ విడతలో ఒకసారి నానో యూరియా వంటి ఎరువులు పిచికారీ చేయాలని సూచించారు. నానో ఎరువుల వాడకం వలన 10శాతం దిగుబడి పెరుగుతుందని సూచించారు. రసాయన ఎరువులు అదికంగా వాడుట వలన భూమి కాలుష్యం, భౌతిక లక్షణాలు దెబ్బతింటాయని తెలిపారు. నానో ఎరువుల వల్ల తక్కువ మోతాదులో అధిక ఫలితం ఉంటుందని చెప్పారు. సాధారణ ఎరువులతో పోలిస్తే నానో ఎరువులు చాలా తక్కువ పరిమాణంలో వాడినా పంటకు సమృద్ధిగా పోషకాలు అందిస్తాయని తెలిపారు. మొక్కలకు త్వరగా శోషణ, నానో కణాల పరిమాణం చిన్నదిగా ఉండటంతో మొక్కలు వేగంగా శోషించుకుని పెరుగుదల సాధిస్తాయని తెలిపారు. నేలలో లీకేజీ, ఆవిరైపోవడం, వర్షంలో కొట్టుకుపోవడం వంటి నష్టాలు తగ్గుతాయని తెలిపారు. సరైన విధంగా వాడితే పంట దిగుబడి, నాణ్యత మెరుగవుతుందని తెలిపారు. నేల, నీరు, గాలి కాలుష్యం తగ్గి పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. నానో యూరియా, నానో డిఎపి వంటి ద్రవ ఎరువులు స్ప్రే చేయడం ద్వారా సులభంగా పంటలకు ఇవ్వవచ్చని అన్నారు. అనంతరం యూరియా, డిఎపి ఎరువులు పంపిణీ చేశారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని చెప్పారు. అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని పిఎసిఎస్ ప్రెసిడెంట్ మండవ తాతజీ రైతులను కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసరావు, ఎఇఒ రామకృష్ణ, విఎఎ పృథ్వి పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

పేదలకు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక టిడిపి కార్యాలయంలో విజయవాడ 'అను' మై బేబీ హాస్పిటల్, ఐఎంఎ, ఎఎస్‌పి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మహిళలకు పిసిఓడి సమస్యలు, గర్భిణి స్త్రీలకు, చిన్న పిల్లలకు గుండె, కిడ్నీ, ఎముకలు, కీళ్లు, షుగరుకు సంబంధించిన వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. సూచనలు సలహాలు అందజేశారు. ఈ వైద్య శిబిరం నందు బిపి, షుగర్‌కు సంబంధించిన ఆర్‌బిఎస్ పరీక్ష, గుండె రక్తనాళాల సంబంధించిన ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరంలో 400 మందికి చికిత్స అందించినట్లు తెలిపారు. రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చికిత్స, సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అందరికీ వైద్యం అందాలనే లక్ష్యంతో తీర ప్రాంత ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.



నూతనంగా ఎన్నికైన ఆలయ పాలకవర్గం

దేవస్థాన పాలకవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గ కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గత కమిటీ సభ్యులకు పోటీగా ఎవరు నామినేషన్ ఇవ్వక పోవడంతో ఏకగ్రీవంగా పాత కమిటీనే ఎన్నికయ్యారు. ఆలయ అధ్యక్షునిగా అమర ఆంజనేయులు, ఉపాధ్యక్షులు యేల్చూరి శ్రీనివాసరావు, కార్యదర్శి మువ్వల కాశీ విశ్వనాథం, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. భక్తులు, గ్రామస్థులు కొత్త పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

యూరియా కోసం తప్పని తిప్పలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

యూరియా కొరతతో రైతులకు తిప్పలు తప్పడంలేదు. ఎండలో గంటల తరబడాల్సిన దుస్థితి వచ్చిందని వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ వద్దనున్న పిఎసిఎస్ కార్యాలయం వద్ద లైన్లో ఉన్న రైతులతో ఆయన మాట్లాడారు. రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ శాతం కౌలు రైతులే లైన్లో ఉండటంతో ఉనతాధి కారులతో పాటు, వ్యవసాయ అధికారులు సరిపడా యూరియా రైతు సేవా కేంద్రాల వద్దకు నేరుగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెల్లవారు జాము నుండి లైన్లో నిలబడినా ఒక్క బస్తా దొరక్క రైతులు ఆవేదన చెందుతున్నారని, ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. అరకొరగా యూరియా వచ్చినా అధికారులు వారికి కావాల్సిన వారికే ఇస్తున్నారని రైతులు ఆయన ఎదుట వాపోయారు. ఎంత భూమి ఉన్నా ఒక బస్తా మాత్రమే ఇవ్వడంతో ఏం చేయాలో రైతులకు అర్థం కాక కంటనీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగినన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 9న రైతులతో కలిసి రేపల్లె ఆర్డీఒకు వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు.


రైతులతో మాట్లాడుతున్న అశోక్ బాబు

నేడు యూరియా పంపిణీ

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని రైతులకు 99 మెట్రిక్ టన్నుల యూరియా సోమవారం పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు ఎఒ హేమంత్ భరత్ కుమార్ తెలిపారు. మండలంలోని ప్యాపర్రు, మొప్పర్రు గ్రామంలో 39.6 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కూచిపూడి, పెద్దపూడి, తురుమెళ్ళ, వామనగుంటపాలెం, కేటీవర్రు, మూల్పూరు, అమర్తలూరు, ఇంటూరు పిఎసిఎస్‌లకు ఒక్కొక్క సంఘానికి 19.8 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. మొత్తం 99 మెట్రిక్ టన్నుల యూరియా నేడు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. స్లాట్ సిస్టం, టికెట్ సిస్టం ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

కోర్టు ఆదేశాలతో విధులు అప్పగింత

ప్రజాశక్తి -యద్దనపూడి


బి శివరామకృష్ణ

మండలంలోని పూనూరుకు చెందిన బత్తుల శివరామకృష్ణ మార్టూరు తహశీల్దారు కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ విధానంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గత సంవత్సరం అధికారులు అక్రమంగా ఒట్టు తొలగించినట్లు సరైన విచారణ చేయకుండా విధులు నుండి తప్పించారు. తన తప్పు ఏమిలేదని అధికారులు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు. విధిలేని పరిస్థితుల్లో ఏపి హైకోర్టును ఆశ్రయించారు. న్యాయ స్థానం స్టే విధించింది. స్టే తీసుకొని అధికారులు వద్దకు వెళ్ళి విధులలో చేర్చుకోమని వేడుకొనగా అధికారులు నిరాకరించారు. మళ్లీ కోర్టు తీర్పును ఉల్లంఘించిన అంశంపై కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం కలెక్టర్ తమ్మిమ్ అన్సారియా విధుల్లో చేర్చుకోమని ఆర్డర్స్ ఇవ్వగా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలో విధుల్లో చేరాడు. తమ అబ్బాయి తప్పేమిలేక పోయినా విధులు నుండి తొలగించిన అధికారులు ఇప్పుడు అసలు దోషులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దర్శి

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మండల మహాసభ సుందరయ్య భవనంలో ఆర్ జెస్సీపాల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు సందు వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగి పోతావుందని అన్నారు. ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్ర, కేంద్ర శాఖలలో ఖాళీగా ఉన్న 8లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లు ఇంటికో ఉద్యోగం, నల్లధనాన్ని వెలికి తీయాలని. నిరుద్యోగ భృతి కల్పించాలని, దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా పారిశ్రామిక అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండు చేశారు. భవిష్యత్తులో యువత పోరాటాల్లోకి రావాలని కోరారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షులుగా షేక్ పీరాసాహెబ్, కార్యదర్శి ఆర్ జెస్సీపాల్, ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాసులురెడ్డి, కె కళ్యాణ్, పి లోకేష్. సహాయ కార్యదర్శులు కంట వెంకట్రావు, బి రామాంజి నాయక్, టి రాకేష్, రోషన్, డి గోపి, కమిటీ సభ్యులుగా ఎల్ శ్రీనివాసులురెడ్డి, షేక్ సుభానీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టిడిపి బలోపేతానికి కృషి చేస్తా

టిడిపి మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి


కొండ కృష్ణారెడ్డిని అభినందిస్తున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- కనిగిరి

టిడిపి మండల నూతన అధ్యక్షునిగా నియమితులైన కొండ కృష్ణారెడ్డిని టిడిపి నాయకులు స్థానిక అమరావతి గ్రౌండ్లో ఆదివారం ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మండలంలోని అన్ని పంచాయతీల నుంచి పార్టీ శ్రేణులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్షుని బాధ్యత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అప్పగించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము కానీ కుండా బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలోని నాయకులను కలుపుకొని ఐక్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలు ఓబుల్ రెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, మాలపాటి ఓబుల్‌రెడ్డి, మూలే బాలిరెడ్డి, డీకాల పెద్దన్న, దమ్ము రవికిరణ్, పచ్చవ వెంకటేశ్వర్లు, మితికల శ్రీనివాసులు, ఈర్ల కిషోర్, అట్లా మల్లికార్జున్, మధు, సుబ్బారావు పాల్గొన్నారు.

టిడిపి పట్టణ అధ్యక్షునిగా ఫిరోజ్

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఫిరోజ్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, సీనియర్ నాయకులు దేవ రాజుగట్టు శివ కాశయ్య, గౌరవ అధ్యక్షులు బొప్పరాజు సుబ్బరావు, దోసపాటి బ్రహ్మ గౌడ్, కంఠ్లకుంట గురుప్రసాద్, పాతూరు నాగ, నల్లబోతుల దొరసాని, షేక్ ఫాతిమా, వీర దుర్గ, వీరలక్ష్మి, గుజ్జుల నారాయణమ్మ, అనుమాటి సుబ్బలక్ష్మి అభినందనలు తెలిపారు.


ఫిరోజ్‌ను అభినందిస్తున్న బీసీ సంఘం నాయకులు


ఎన్నికల్లో పాల్గొన్న జమేతుల్ ఉల్మా సభ్యులు

జమేతులుల్మా అధ్యక్షునిగా అబ్దుల్లా

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా జమేతుల్ ఉల్మా నూతన కార్యవర్గ ఎంపిక పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించినట్లు జమేతుల్ ఉల్మా అడహాక్ కమిటీ కన్వీనర్ ముఫ్తీ అబ్దుల్ బాసిద్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ముఫ్తీ అబ్దుల్లా బేగ్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ఆఫీస్ అనస్ సాహెబ్, మౌలానా నూరుద్దీన్ సాహెబ్, మౌలానా ఖలీల్, నజీర్ సాహెబ్, ఇస్మాయిల్ సాహెబ్, కార్యదర్శిగా ఆఫీస్ హుస్సేన్ సాహెబ్, ఇక్బాల్ సాహెబ్, సంయుక్త కార్యదర్శి కాజీ ఆఫీస్ అష్రఫ్, హఫీజ్ అబ్దుల్లా, కోశాధికారి భువన్ సాహెబ్, ఉపాధ్యక్షులు షేక్ మీరా సాద్ సాహెబ్, సభ్యులుగా రియాజ్ గౌస్ లాజం, ముఫ్తీ హుస్సేన్, మౌలానా అన్వర్, మౌలానా ఖాదర్, హఫీజ్ సిద్దిక్, ముస్తఫా ఎన్నికైనట్లు తెలిపారు.

లావణ్య విజయం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని తాళ్లూరుకు చెందిన గాలి లావణ్య ఎస్‌జిటి జిల్లా ప్రథమ ర్యాంకు సాధించగా నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం, తొగట వీర క్షత్రియుల ఆధ్వర్యంలో అభినందిస్తూ సన్మానం చేశారు. పట్టణంలోని గార్లపేట రోడ్డులో ఎబి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మున్సిపల్ చైర్మన్, కేకే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నంబుల మాల్యాద్రి హాజరయ్యారు. లావణ్యను కష్టపడి చదివించిన అమ్మమ్మ ఆదిలక్ష్మమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లావణ్య విజయం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

శింగరకొండ ఆలయం మూత

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రగ్రహణం కారణంగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవస్థానాన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం 9.30 గంటలకు శాస్త్ర ఉత్తరంగా తలుపులు మూసివేశారు. తిరిగి 8న ఉదయం దేవస్థానంలో సంప్రోక్షణ తర్వాత భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి మదమంచి తిమ్మనాయుడు తెలిపారు.



గోడప్రత్రులను ఆవిష్కరిస్తున్న కోన రఘుపతి

9న వైసిపి రైతు పోరుబాట

ప్రజాశక్తి - బాపట్ల

రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై వైసిపి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోందని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. ఈ నెల 9న బాపట్లలో వైసిపి ఆధ్వర్యంలో జరుగనున్న అన్నదాత పోరు గోడ ప్రతులను ఆదివారం వైసిపి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వ విధానాలను బట్ట బయలు చేసేందుకు వైసిపి సిద్ధమైందన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న కూటమి ప్రభుత్వ నిజస్వరూపాన్ని వాడ వాడాలా తెలియజేసేందుకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగే నిరసనలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, మాల్యాద్రి, కాగిత సుధీర్ బాబు, జాల రామిరెడ్డి పాల్గొన్నారు.


గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న వైసిపి అధ్యక్షులు నాయకులు

దర్శి : స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరును జయప్రదం చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. యూరియా బస్తా కోసం క్యూ లైన్‌లో సాయంత్రం వరకు నిలబడి తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు పక్షాన ఈ నెల 9న కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద వైసిపి ఆధ్వర్యంలో జరిగే రైతు పోరు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల కృష్ణారెడ్డి, ఎన్నాబత్తున సుబ్బయ్య, చింత శ్రీనివాసరెడ్డి, టౌన్ అధ్యక్షుడు ముత్తి నీటి సాంబయ్య, ఉమ్మెత్త అంజిరెడ్డి, కెవి రెడ్డి, ముస్లిం నాయకులు మిల్లర్ బుజ్జి, జిల్లా నాయకులు పోలయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



బంగారు పథకం సాధించిన ధనుకృతి

కరాటేలో బంగారు పతకం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన మొండెద్దుల ధనుకృతి అండర్ 11 కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కోచ్ అఖిల్ తెలిపారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలోని తిరుమల ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన ఇన్విటేషనల్ షొటోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ నుండి 350 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ధనుకృతి సంతమాగులూరు బాలాజీ హైస్కూలులో 4వ తరగతి చదువుతోంది. కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన ధనుకృతికి గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కమ్యూనిస్టు ఉద్యమ రథసారథి ఏచూరి

సిపిఎం ఒంగోలు నగర కమిటీ నివాళి



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జీవితం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన సీతారాం ఏచూరి చిరస్మరణీయుడని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు నగరంలోని గాంధీనగర్ భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రంలో పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఏచూరి తన జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేశారని తెలిపారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఐక్యం చేయడంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆయన కీలక భూమిక పోషించారని అన్నారు. సుదీర్ఘకాలం సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగానూ, జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ భారత కమ్యూనిస్టు ఉద్య మానికి, అంతర్జాతీయ వామపక్ష ఉద్యమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికన్ సామ్రాజ్యవాదం సుంకాల పేరుతో భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నా, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అన్ని వనరులు అప్పగిస్తూ మరోవైపు ప్రజల మధ్య విభజన సృష్టిస్తోందని విమర్శించారు. ఇలాంటి సమయంలో సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం దేశానికి పెద్ద లోటని పేర్కొన్నారు. రాజ్యాంగ లౌకిక విలువలను కాపాడేందుకు, మతోన్మాద విధానాలను ఎదిరించేందుకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు బి.వి. రావు, సీనియర్ నాయకులు ఎం.డి. యాసిన్, స్థానిక నాయకులు షేక్ పీర్ సాహెబ్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

దాచూరి మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



శిబిరంలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దాచూరి రామిరెడ్డి రెగ్యులర్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఐదు గంటలకే నిర్వాహకులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు జిబిఆర్ ఫౌండేషన్ సహకారం, యుటిఎఫ్ సౌజన్యంతో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపుకు 1560 మంది పేషంట్లు హాజరై వైద్యసేవలు పొందారు. ఈ క్యాంపుకు విజయవాడ కు చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు డా.గోపాళం శివన్నారాయణ, డా.బి. హరిబాబు, డా.ఎల్ జాన్ రిచర్డ్స్,డా. చాపల వంశీ కష్ణ, డా. ఎస్ ధీరజ్ బాబు,డా. సందీప్ ప్రకాష్, డా. ఎం శరత్,డా.రంజిత్ భాషా,డా. జి చైతన్య, డా.ఎస్ కె సమీర్ శర్మ, డా. ఎం చైతన్యకష్ణ తో పాటు పలువురు వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్ లో 2 నెలలకు సరిపడా మందులు రూ 200 లకు అంద చేశారు. అవసరమైన రోగులకు అతి తక్కువ ధరకు ఇన్సులిన్ అందజేశారు. క్యాంప్ కన్వీనర్ మాదాల వెంకటరావు మాట్లాడుతూ మెడికల్ క్యాంపు నిర్వహణకు రూ 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్(చీమకుర్తి), రాపర్లకు చెందిన ఢాకా చింపిరిరెడ్డి, వెంకమ్మల జ్ఞాపకార్థం అందించిన ఢాకా సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ క్యాంపునకు గత పది సంవత్సరాలనుండి స్వచ్ఛందంగా సేవలందిస్తున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి, ప్రజాసంఘాల నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా మెడికల్ క్యాంపు నిర్వహణలో రిజిస్ట్రేషన్, టెక్నికల్, ఫార్మసీ, కౌన్సిలింగ్ వంటి 10 విభాగాలలో స్వచ్ఛందంగా సేవలందించిన 140 మంది ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలను వెంకట్రావు అభినందించారు.

మెడికల్ కాలేజీలు ప్రభుత్వమే నిర్వహించాలి

డివైఎఫ్ఐ డిమాండ్



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కె.ఎఫ్.బాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా ప్రభుత్వమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో కార్యకర్తల తరగతులు నిర్వహించారు. నగర ఉపాధ్యక్షులు కె.వంశీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.ఎఫ్.బాబు ముఖ్య ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని చెప్పారు. ఇటీవల జరిగిన డిఎస్సీ లో కొంతమంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయినా, ఇంకా మిగిలిన ఖాళీలను పూడ్చేందుకు వెంటనే కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఒంగోలు ఎయిర్‌పోర్ట్, ఒంగోలు వాన్‌పిక్ ప్రాజెక్ట్, కనిగిరి నిమ్జ్, దొనకొండ ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జిల్లా యూనివర్సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి దానిని సంపూర్ణంగా అభివద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టీ. నవీన్, శ్రీను, రాము, కె. వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జోక్యంతో అట్రాసిటీ చట్టం నిర్వీర్యం

- ఎస్సీ, ఎస్టీలపై కౌంటర్ కేసులతో బెదిరింపులు..
- అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల ముఖాముఖి



అట్రాసిటీ బాధితుల ముఖాముఖిలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది కరీముల్లా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మితిమీరిన రాజకీయ జోక్యంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అభాసుపాలవుతోందని, బాధితులపై కౌంటర్ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల ముఖాముఖీ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాది అట్లూరి రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రఘురామ్, తిరుపాలు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. బాధితులు అట్రాసిటీ కేసుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు న్యాయ సహాయం అందిస్తుందన్నారు. వీటిపై పూర్తి సమాచారం కోసం మరియు కేసు అనంతరం ఏ విధంగా వ్యవహరించాలో బాధితులకు అవగాహన కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన బాధితులతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ బాధితులు ప్రభుత్వ లాయర్‌తో పాటు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి నచ్చిన ప్రైవేట్ లాయర్‌ను నియమించుకునే వెసులుబాటు ఉన్నట్లు వివరించారు. కేవీపీఎస్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల నిర్వాహకులను న్యాయవాదులు అభినందించారు. హైకోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా మాట్లాడుతూ మతతత్వ రాజకీయాలతో, చట్టాలను నీరుకారుస్తున్న శక్తులను ఎదిరించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. న్యాయవాది అడ్డగబొట్టు సుధాకర్, కొల్లీ ఏడుకొండలు, ఎం డి యాసిన్, డి హరిబాబు, సుధీర్, వి. గ్రేస్ కుమారి మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన పలువురు బాధితులకు న్యాయవాదులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు రఘురామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్, టి.రామారావు, కత్తియోబు, నెల్లూరు ప్రకాశం బాపట్ల తిరుపతి జిల్లాలకు చెందిన అట్రాసిటీ బాధితులు, కెవిపిఎస్ కార్యకర్తలు, యువ లాయర్ డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మీకోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు వారి అర్జీల నమోదు, నమోదైన అర్జీలకు సంబంధించిన స్థితి తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు.

ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ

- పంచాయతీల్లో మ్యాజిక్ డ్రైయిన్స్ నిర్మాణం
- ఉద్యాన పంటల లక్ష్యాల సాధన
- నీటి సంరక్షణ పనుల నిర్వహణకు కృషి
- జిల్లా నీటియాజమాన్య సంస్థ పీడీ జి.జోసఫ్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ తెలిపారు. ఎంపిక చేసిన పంచాయతీలలో మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నామన్నారు. నీటి సంరక్షణ పనుల నిర్వహణను చేపట్టి రాష్ట్రంలో జిల్లాను మంచి స్థానంలో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లా నీటియాజమాన్య సంస్థ చేపట్టిన పనుల వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే...

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలో 15 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి పంచాయతీలో 25 ఇంకుడు గుంతలకు తగ్గకుండా నిర్మిస్తున్నాం. 12,687 ఇంకుడు గుంతలకు పరిపాలనా ఆమోదం తీసుకున్నాం. 6035 గుంతలు తవ్వి 2216 గుంతలకు మెటీరియల్ పంపాం. 2014 ఇంకుడు గుంతలు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 15 నాటికి ఇచ్చిన లక్ష్యాల సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. ఇంకుడు గుంతల నిర్మాణంలో జాతీయ స్థాయిలో ప్రకాశం 8వ స్థానంలో, రాష్ట్రంలో జిల్లా 6వ స్థానంలో ఉంది. ఈ స్థానం మెరుగుపరిచేలా కృషి చేస్తున్నాం.



పంచాయతీల్లో మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణం

నీటి సంరక్షణ పనులలో పంచాయతీలలో మ్యాజిక్ డ్రెయిన్ నిర్మించేలా కృషి చేస్తున్నాం. మ్యాజిక్ డ్రెయిన్ విధానంలో ఇళ్లల్లో నుంచి వచ్చే వ్యర్థపు నీరు నేరుగా భూమిలో ఇంకేలా చూస్తున్నాం. వెలిగండ్ల మండలం చౌడవరం, మార్కాపురం మండలం పెద్ద నాగులవరం, టంగు టూరు మండలం శివపురం, ముండ్లమూరు మండలం వేములబండ, రాచర్ల మండలం గౌతవరం, కొత్తపట్నం మండలం పాదర్తిలో మ్యాజిక్ డ్రెయిన్స్ ఈనెల 1న ప్రజా ప్రతినిధుల ద్వారా శంకుస్థాపన చేయించాం. మ్యాజిక్ డ్రెయిన్స్ అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాం.

ఉద్యాన తోటల లక్ష్యాల సాధన

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన తోటల పెంపకం కార్యక్రమంలో జిల్లాకు మొత్తం 5000 ఎకరాల లక్ష్యాన్ని నిర్ధేశించారు. ఇప్పటివరకు 4651 ఎకరాలు గుర్తించాం. 3500 ఎకరాలకు అనుమతి తీసుకొని 367 మంది రైతులకు సంబంధించిన 863 ఎకరాల్లో ప్లాంటింగ్ పూర్తి చేశాం. కార్యక్రమానికి మొత్తం 179 కోట్లు ఖర్చు చేశాం.

1.11 కోట్ల పనిదినాలు కల్పించటం లక్ష్యం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 4.50 లక్షల కుటుంబాలకు జాబ్ కారులు మంజూరు చేశాం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 1.11 కోట్ల పనిదినములు కల్పించుట లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 10 లక్షల పనిదినాలు కల్పించాం. ఇందుకుగాను వేతనాలు రూపంలో రూ.248.39 కోట్లు అందజేశాం. సుమారు 2.86 లక్షల కుటుంబాలలోని 4.82 లక్షల మంది లబ్ధి పొందారు. ఇప్పటి వరకు 972 కుటుంబాలకు 100 రోజుల పని దినాలు పూర్తి చేశాం. గ్రామీణ మౌలిక వసతుల కల్పన కొరకు రూ.63.06 కోట్లు విలువైన మెటీరియల్ చెల్లింపులు లో ఖర్చు చేశాం.

నీటి సంరక్షణ పనుల నిర్వహణకు కృషి

పశ్చిమ ప్రకాశంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో ఉపాధి హామీ పథకంలో నీటి నిల్వ పనులు చేపట్టాం. అందులో భాగంగా ఈ సంవత్సరం 1784 ఫారం పాండ్‌లు, 689 డగౌట్ పాండ్‌లు, 1474 చెరువులు పునరుద్ధీకరణ, 3486 ఇంకుడు గుంటలు పూర్తి చేశాం. నీటి నిల్వ పనులు చేపట్టడం ద్వారా బోర్లలో నీటి నిల్వలు పెరిగి రైతులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గాను రూ. 39.28 కోట్ల రూపాయిలు ఖర్చు చేశాం.

గోకులాలు నిర్మాణానికి చర్యలు

పశువులకు మంచి నీడ కల్పించి ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం ద్వారా పాల దిగుబడిని పెంచే లక్ష్యంలో భాగంగా ఉపాధి నిధులతో జిల్లాలో మొదటి విడతగా 833 పశువుల షెడ్లలను పూర్తి చేశాం. రెండో విడతగా 1,458 పనులను లక్ష్యంగా చేసుకుని, యిప్పటి వరకు 71 పనులు పూర్తి చేశాం. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.